జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 02 సెప్టెంబర్ 2025 పేజీలు : 14





2 లో..

## గణేశుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి


2

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే

# పరిష్కరించాలి

ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, పాఠశాలలు తనిఖీ చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 99 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 30, రెవె న్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి.



ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందున వీధి కుక్కలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వ హించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంపీడీవోలు వెంటనే పంచాయతీ కార్యదర్శులతో ఈ విషయం పై సమావేశం నిర్వహించాలన్నారు. ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, పాఠశాలలు తనిఖీ చేయాలని చెప్పారు. దర్తి ఆబా జనజాతీయ యోజన తదితర పథకాల కింద చేపట్టిన యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఏదైనా చిన్న చిన్న పనులు మంజూరు చేయవలసి వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ , ఆర్డీవోలు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## రైతులందరూ సుభిక్షంగా ఉండాలి

### డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)



గణనాథుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా సహకార బ్యాంక్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం ఆరవ రోజు సందర్భంగా ఆయన వినాయకుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, బ్యాంకు కస్టమర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..జిల్లాలోని ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, ఆర్పీటీ మేనేజర్ రవీందర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



2 లో..

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## ప్రజావాణి 76 ఫిర్యాదులు



## జాతీయ పక్షిని గుర్తించి స్థానికులు

నిడమనూరు,సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి) :నిడమనూరులో సోమవారం సాయంత్రం బొడ్రాయి వీధిలో తిరుగుతున్న జాతీయ పక్షి నెమలి ని గుర్తించిన స్థానికులు పోలీస్ లకు సమాచారం ఇవ్వగా నిడమనూరు ఎస్ ఐ సురేష్ వెంటనే అక్కడి వెళ్ళి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విక్రమ్ కు సమాచారం అందించి ఆ నెమలిని వారికి అప్పగించినారు...పరువురు స్థానికులు అభినందించారు.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



2 లో..

# గణేశుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## రైతులకు యూరియా కొరత రాకుండా చూస్తాం

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిరెడ్డి

## మాడుగుల నవీన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి):**

గణేష్ ని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటుచేసిన గణేశు నికి,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ గణేష్ ని ఆశీస్సులతో రైతులు సుఖశాంతులతో ఉండాలని కోరారు. అదేవిధంగా రైతులకు మంచి పాడిపంటలు పండి మంచి ధర రావాలని, రైతులు సుఖశాంతులతో ఉండాలని కోరారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేకుండా ప్రజలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. సకాలంలో వర్షాలు పడడంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు.రైతులు,వ్యాపారుల సహకారంతో మార్కెట్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జహీర్, బైరు శైలేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ముకర్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముప్పారపు నాగేశ్వరరావు, కక్కిరేణి చంద్రశేఖర్, సంతోష్, పయిడిమర్రి రమేష్, సౌదయ్య, శెట్టి నాగేశ్వరరావు, కందుల వెంకట్, బజ్జూరి శ్రీనివాస్, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీశైలం, నాగరాజు, మాధవరెడ్డి, శ్రీనివాసు, శివ, సురేష్, శరత్, వెంకటేశ్వర్లు, శ్రవణ్, అయ్యప్ప పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,( ప్రజాజ్యోతి ):**

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. సోమవారం పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జి జె ఆర్ యంగ్ స్టర్స్ కమిటీ సభ్యులు గణేష్ మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. గణేష్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజలందరూ వినాయకుడి కరుణ కటాక్ష వీక్షణాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అన్నదానాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాగు నాయక్, శరత్, శ్రీనివాస్ రాథోడ్, సైదిరెడ్డి, చిన్న,రాజు,రమేష్, యశ్వంత్, శ్రీకాంత్, సాయి వంశీ,చరణ్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## జేఏసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిల్ల మురళి

## ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

**నల్గొండ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)**

పి.ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిల్ల మురళి డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షన్,కార్మికులు ఐక్యంగా నల్ల దుస్తులు ధరించి కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సి.పి.ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఉద్యోగులు ఉద్యోగ జీవిత జీవితాంతరం భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ వాటాను గత ప్రభుత్వం నుండి జమ చేయకపోవడం దారుణం అన్నారు.ఉద్యోగులు సిపిఎస్ ద్వారా నష్టపోతున్నారని, ఉద్యోగులు పెండింగ్ బిల్లులను అందజేయాలని అన్నారు. హెల్త్ కార్డులను అమలు చేసి జీవో ఎమ్మెస్ నెంబర్317 బాధితులను న్యాయం చేయాలని తెలిపారు. అనంతరం హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సిపిఎస్ కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన మీటింగ్ కు జిల్లా నుండి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి,జేఏసీ కో చైర్మెన్ వెంకటేశ్వర్లు,రాజశేఖర్,తరాల పరమేష్ ,అలీమ్,వెంకులు, బిక్షమయ్య,జనార్ధన్,సందీప్ రెడ్డి,చరిత రెడ్డి అలీం కృష్ణమూర్తి శ్రీశైలం,వెంకట్రాంరెడ్డి,చేకూరి నరసింహ చారి,రాంబాబు, ఆకునూరి లక్ష్మయ్య,వెంకట్ రెడ్డి,కత్తుల మనోజ్ ప్రదీప్, ప్రవీణ్,సైదులు,సత్యనారాయణ, రవీందర్ రెడ్డి,లింగయ్య, నారాయణ స్వామి కాశీం మధు మల్లికార్జున్ స్వామి నేతా,నరేష్, రాజశేఖర్ రుణ దేవి,ధారావత్ సైదులు,రమ్య సుధా,ఏడుకొండలు, అజీమ్,శ్రీనివాస్, జేఏసి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి 76 ఫిర్యాదులు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ కొన్ని శాఖల్లో ఎక్కువ రోజుల నుండి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని,అలాంటి శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.కాగా ఈ సోమవారం భూములకు సంబంధించి 41 ఫిర్యాదులు,ఎంపీడీవోలకు 13,మున్సిపల్ కమిషనర్లకి 8,ఇతర అధికారులకు 14 ఫిర్యాదులు,మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదు దారుల ఆయా సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని,జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ,పిడి వివి అప్పారావు,డిపి ఓ యాదగిరి,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,డి సీ ఓ పద్మ,డి ఈ ఓ అశోక్,డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్,డి ఎస్ ఓ మోహన్ బాబు,ఈ డి ఎస్ సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్,సంక్షేమ అధికారులు శంకర్,దయానందరాణి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపర్టిడెంట్లు సాయి గౌడ్,సంతోష్ కిరణ్,శ్రీనివాసరాజ్, శ్రీలత రెడ్డి,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని మండపం వద్ద అన్నప్రసాద వితరణ

**నాంపల్లి, సెప్టెంబర్ , 01 (ప్రజా జ్యోతి):**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాంపల్లి పట్టణ కేంద్రంలో ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా స్వామివారికి భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యం, గుగ్గిళ్ళు, పాయసం, పులిహోర సమర్పించారు. భక్తులు తమ కోరికలు నెరవేర్చాలని వేడుకుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ



చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని అన్నారు. స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దలు, యువత ,మహిళలు, చిన్నారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా సతీష్ చంద్ర యాదవ్

## శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ సిబ్బంది

**నల్గొండ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)**

ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ డివిజన్ -6 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఏం సతీష్ చంద్ర యాదవ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేశారు. ఇప్పుడు పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిఇఇ లు జీ.విట్టలేశ్వర్, ఎం శ్రీనివాస్, పీ పిచ్చయ్య, ఏఈఇ లు, డివిజన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# 30 వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో గల కొత్త బస్టాండ్ దగ్గర నుంచి హైటెక్ బస్టాండ్ వెనుక భాగము జాతీయ రహదారికి సమీపంలో ఉన్నందున అంతర్రాష్ట్ర దొంగలు,చైన్ స్నాచింగ్ లు దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండంతో కలెక్టరేట్



కార్యాలయంలో ప్రజావాణిలో సోమవారం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి 30 వార్డు మాజీ కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి మల్సూర్ ఆధ్వర్యంలోవినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల మునిసిపాలిటీలోని శ్రీ శ్రీ నగర్-వార్డ్ లో కెమెరాల ఏర్పాటు కొరకు అంచనా 3.00 లక్షలు.ఎస్సీ ఎక్స్ ఏజెన్సీ పేరు మీద ఎంపీడీవో సూర్యాపేట పేరు మీద మంజూరు చేయబడ్డాయని తెలిపారు.తక్షణమే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వార్డు ప్రజల ఇబ్బందుల దృష్ట్యా సత్వరమే సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# ఆటోనగర్ లో అన్నదాన వితరణ

విఘ్నాల తొలగి అందరికీ శుభాలు కలగాలి

తంగేళ్ల శ్రీనివాస్ రెడ్డి సంగీత

ఎడ్ల సునీల్ కుమార్ విజయ కుమారి

మిక్కిలినేని క్రాంతికుమార్దంపతులు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి):

గణనాథుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ప్రజలందరికి శుభాలు కలగాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. 14 వ వార్డు ఆటోనగర్ నందు కిషోర్ థియేటర్ సమీపంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఎనిమిదో వార్షికోత్సవ సందర్భంగా సోమవారం తంగెళ్ల శ్రీనివాస్ రెడ్డి సంగీత, ఎడ్ల సునీల్ కుమార్ విజయ కుమారి, మిక్కిలినేని క్రాంతి కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను కులాలకు మతాలకు అతీతంగా ఎంతో ప్రశాంతంగా నిర్వహించుకోవడం హర్షణీయమని వారన్నారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ సుఖ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రామ్ దేని ఆదినారాయణ, ఉపాధ్యక్షులు దేశోజు యాదగిరి, సభ్యులు కృష్ణ, వేణు, మల్లయ్య, బాలయ్య, మల్లేష్, త్రినాథ్, ఏ యాదగిరి, చిట్టిబాబు, విజయ్, రాజు, పాషా, మిల్కి రాజు, ధీరజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే గొప్ప వేదికలు గణేష్ మండపాలు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):

కోదాడలో అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ధనలక్ష్మినగర్ 14 వ వార్డు లో శ్రీ రామ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు పట్టణంలోని స్థానిక ధనలక్ష్మినగర్ ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద కోదాడ మున్సిపాలిటీ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ కమదన చంద్రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి మల్లీశ్వరి మహిళా భక్తులతో కలిసి పాల్గొని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి పండగలు నిర్వహించుకోవడం వలన మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం లో కీలక పాత్ర పోషిస్తాయని ముఖ్యంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరినీ ఒకచోట చేర్చి మన దేశ ఐక్యతను చాటిచెప్తాయని అదేవిధంగా గణేష్ మండపాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యము, సమైక్యతను పెంచే వేదికలు అని మరియు వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం పుణ్య కార్యమని ఇలాంటి అన్నదాన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నదాన వితరణ స్వీకరించి భగవంతుని ప్రేమకు, కృపకు పాత్రులు కావాలని తెలిపారు అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున దాతలు ముందుకు వచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళా భక్తులు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అరెస్టులా...?

మండల అధ్యక్షురాలు మేకల జయమ్మ

తుంగతుర్తి, సెప్టెంబర్ 1,(ప్రజా జ్యోతి):



ఇచ్చిన హామీలను అమలు చేయమన్నందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేయటం దుర్మార్గమైన చర్యని ఆశా కార్యకర్తల మండల కమిటీ అధ్యక్షురాలు మేకల జయమ్మ అన్నారు. ఆశ వర్కర్లను తుంగతుర్తి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో జయమ్మ మాట్లాడుతూ... తమ వేతనాన్ని 18 వేల రూపాయలు పెంచాలని కోరుతూ శాంతియుతంగా పోరాటం చేస్తున్న ఆశ వర్కర్ ను అరెస్టు చేయడం బాధాకరమన్నారు. మా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్తుంటే పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం బాధాకరమన్నారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల జీతం కావాలని ప్రభుత్వం పై, డిమాండ్ చేయగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా వేతనాన్ని పెంచుతామని, నాడు హామీ ఇచ్చారని, ఎన్నికల్లో గెలిచి, నేటి వరకు కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు పెంచే విధంగా కృషి చేయాలని వారు కోరారు. శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ పోలీసులు ఉదయమే వచ్చి, అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్లు కమలమ్మ, సునీత, ఉమా, కోకిల, రేణుక ,పద్మ, బుజ్జి ,రమాదేవి, గుడిపాటి కమల ,గాజుల లక్ష్మీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

# తక్కళ్లపల్లి ఎంపీటీసీ స్థానం కాంగ్రెస్ పార్టీదే పైచెయ్యి

రిజర్వేషన్ ప్రకటన కోసం ఎదురుచూపు

ప్రజాజ్యోతి సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి)




తెలంగాణ స్థానిక సంస్థ ఎన్నికలకు సమరశంఖం మోగింది. ఎన్నికల నిర్వాహ కోసం పూర్తి ఏర్పాట్లు చేయాలనీ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటిసిల ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలను, ఓటర్ల జాబిత విడుదల నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఓటర్ల జాబితాను రూపొందించి ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారిచేసింది. సెప్టెంబర్ 6వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలవారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలనీ ఈసీ కోరింది. ఇక సెప్టెంబర్ 10వ తేదీన తుది పోలింగ్ కేంద్రాలను, ఓటర్ల జాబితాను ముద్రించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఇది ఇలా ఉంటే ఇక చింతపల్లి మండలానికి వస్తే ఒకటి జడ్పీటీసీ, 14 ఎంపీటీసీ, 36 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత స్థానిక ఎన్నికల్లో 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా మరో ఎంపీటీసీ స్థానం పెరగడంతో 14 ఇక మండలంలోని ఉన్న 14 ఎంపీటీసీ స్థానాలను ఏ పార్టీ ఎన్ని గెలుస్తుందో ప్రజల అభిప్రాయ సేకరణతో చూద్దాం. ఇందులోని భాగంగా తక్కళ్లపల్లి గ్రామం ఎంపీటీసీ స్థానం 1095 ఓటర్లు ఉండగా ఇందులో మూడు గ్రామపంచాయితీలు ఉన్నాయి. రొట్టీగడ్డ తాండ 326, ఉమ్మాపురం 484, చాకలిశేరిపల్లి 740 లతో కలిపి మొత్తం 2646 ఓటర్లకు ఎన్నికలు జరగాలి. అయితే 2019 ఎన్నికల్లో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకుంది. కానీ ఇప్పుడు జరగబోయే ఎన్నికలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఈ ఎంపీటీసీ స్థానంలో కలివిగా ఉన్న గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటింగ్ మెజార్టీ ఎక్కువ ఉన్నట్లు సర్వేలో తెలిందీ. ఇక రిజర్వేషన్ కోసమే ఆశవాహులు ఎదురు చూస్తున్నారని తెలుస్తుంది. ఈ ఎంపీటీసీ స్థానంలో రిజర్వేషన్ చూసుకుంటే కచ్చితమైన సమాచారంతో రిజర్వేషన్ జనరల్ వస్తే మాజీ సర్పంచ్ గుర్ధపల్లి నరసింహారెడ్డి పోటీ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక బీసీ రిజర్వేషన్ వస్తే మాత్రం పోతగోని రాములు కు గాని ,చాకలిశేరిపల్లి మాజీ సర్పంచి పాలగోని జంగయ్య గౌడ్ గాని ఎంపీటీసీ టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక ఇక్కడ ఎవ్వరికి టికెట్ ఇచ్చిన కలిసి కట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి పాత్ర వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఇక రిజర్వేషన్స్ కోసమే ఎదురుచూపు.

# అన్ని దానాలలో అన్నదానం మిన్న

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి): అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న అని అన్నం పరబ్రహ్మ స్వరూపమని 30వ వార్డు మాజీ కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూరు గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 30 వ వార్డులోని సూర్యాపేట పబ్లిక్ స్కూల్ సమీపంలో గజదంత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో కులాలకు మతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజదంత యూత్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిశిక రాహుల్, అన్నదానం ప్రసాద వితరణ దాతలు కీర్తి మహేష్, కీర్తి అరుణ రాజు, పిశిక సత్యనారాయణ మంజుల, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాలు... ఆధ్యాత్మిక చైతన్య కేంద్రాలు

దేవుడి పేరిట పేదల ఆకలి తీర్చడం ఎంతో పుణ్యం

- పెద్ది శ్రీనివాస్ గౌడ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,( ప్రజాజ్యోతి ) :

ప్రజల్లో ఆధ్యాత్మికతతో పాటు, స్నేహ బంధాన్ని పెంపొందించే చైతన్య వేదికలు గణేష్ మండపాలని అన్నారు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది శ్రీనివాస్ గౌడ్. సోమవారం పట్టణంలోని సుందర్ నగర్ లో శంకర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల ఏడవ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఏటా గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. దేవుడి పేరిట మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమని అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంజ శంకర్, కమిటీ సభ్యులు సురేష్, కొండలు, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తీసిన గుంతలను వెంటనే పూడ్చాలి

### సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్

**సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి):**




సూర్యాపేట మున్సిపాలిటీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పట్టణంలో కొత్తగా వేసిన రోడ్లను సైతం పగలగొట్టారని ప్రభుత్వం వెంటనే కొత్త రోడ్లు వేయాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం పోరుబాట లో భాగంగా పట్టణంలోని 9వ వార్డులో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కొత్తగా వేసిన రోడ్లన్నీ సైతం వదలకుండా ఇస్తానుసారం రోడ్లను పగలగొట్టి పైపులు వేసిన గుప్తాదారులు దానిపై కొత్త రోడ్డు వేయకుండా వెళ్లిపోయారని అన్నారు.తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పగలగొట్టిన రోడ్లను పునర్నిర్మాణం చేయాలన్నారు.9వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలన్నారు.వృద్ధులు,వితంతువులు, వికలాంగులు పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్ మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గండమల్ల భాగ్యమ్మ,శశిరేఖ, సైదమ్మ, ఎల్లమ్మ, పిట్టలరాణి, పద్మ, వెంకటమ్మ,మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కప్పల నరసింహ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

### యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 01, (ప్రజాజ్యోతి) :**

సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామ సిపిఐ కార్యదర్శి కప్పల నరసింహ ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి యానాల దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు లు అన్నారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి దామోదర్ రెడ్డి జనగామ గ్రామంలో కప్పల నరసింహ మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కప్పల నరసింహ సిపిఐ పార్టీ బలోపేతానికి ఉద్యమాలలో ముందు ఉండేవారన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాడారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి చెడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు, బచ్చనగోని గాలయ్య యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు కే శ్రీనివాస్, గురుజ రామచంద్రం, కలకొండ సంజీవ, చిలివేరు అంజయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, చౌటుప్పల మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, నాయకులు కొండూరు వెంకన్న, తిరుపారి వెంకటేశ్వర్లు, రెహమాన్, బుడిగపాక జగన్, మంచాల జంగయ్య, మంచాల సైదులు, సుర్వి నరసింహ, వీర మల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, కందుల లింగమ్మ, కొండూరు వంశీ, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీరుపై భగ్గుమన్న బిఆర్ఎస్

### అధిష్టానం పిలుపుతో నిరసన ర్యాలీ

### హామీలు అమలు చేతకాక... కెసిఆర్ పై అభాండాలు

### - మాజీ ఎమ్మెల్యే తిప్పన

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,( ప్రజాజ్యోతి ):**

కాళేశ్వరం పై వేసిన కమిషన్ రిపోర్ట్ మీద అసెంబ్లీలో జరిగిన



చర్చలు ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ ఎమ్మెల్యేలు కేటీఆర్ హరీష్ రావు ను మాట్లాడనీక పోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అధిష్టానం పిలుపుమేరకు సోమవారం మిర్యాలగూడలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయం నుండి ఆర్టిసి బస్టాండ్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ



కొనసాగించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు దశాబ్దాల కలను సహకారం చేసి, తెలంగాణ సాధించి ముఖ్యమంత్రిగా అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేసిన కేసీఆర్ పై అక్కసు వెళ్ళగక్కుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం అంశంపై అసెంబ్లీలో చర్చ జరపకుండా చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం కేసును సిబిఐ కు అప్పజెప్పడంపై తీవ్రంగా ఖండించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోయే కాలంలో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు నాయక్, నాగార్జున చారి, కుందూరు వీర కోటిరెడ్డి, ఎండి మోసిన్ అలీ, హతిరాం నాయక్, ఎర్రమళ్ళ దినేష్, ధనావత్ బాలాజీ, ఎండి షోయబ్, కోటేశ్వరరావు, ధనవత్ ప్రకాష్, రవి, కుర్ర శ్రీను, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లందా స్ట్రీట్ లో అన్నదానం



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని నలంద స్ట్రీట్ లో అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. గత 14 సంవత్సరాల నుండి వినాయకుని ఉత్సవాల నిర్వహించుకొని ఈ సంవత్సరం తోటి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహా అన్నదాన నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

కోదాడ టౌన్,సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి):

శివాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. కోదాడ పట్టణంలోని 24 వార్డులో సాయి కృష్ణ థియేటర్ బజార్లో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు అంబడి కర్ర వెంకటేష్, కమిటీ సభ్యులు శ్రీహరి, పృథ్వి, వంశీ, రాఖీ, తదితరులు పాల్గొన్నారు.





# మునుగోడు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**మునుగోడు, సెప్టెంబర్,01, (ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్దారుల సన్నాక సభకు వికలాంగుల ఆత్మ బంధువు వృద్ధుల, వితంతువుల,ఒంటరి మహిళల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారనీ వృద్ధుల వితంతువులకు 2000 పెన్షన్ 4000 పెంచాలని వికలాంగులకు 4000 నుండి 6000 కు పెంచాలని నరాలుచచ్చుబడి కదలలేనటువంటి వికలాంగులకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని కొత్త పెన్షన్ దారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి చేయూత పింఛన్దారులను వృద్ధులను వితంతువులను వికలాంగులను,గీత కార్మికులను,చేనేత కార్మికులను చైతన్యవంతులను చేసి సెప్టెంబర్ 9వ తారీఖున జరిగే సన్నాహక సభకు అధిక సంఖ్యలో తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పందుల అంజయ్య మాదిగ,చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ, మునుగోడు మండల విహెచ్పిఎస్ అధ్యక్షుడు తలారి.సహదేవులు,మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ విజయ్ భాస్కర్ మాదిగ,మర్రిగూడ మండల విహెచ్పిఎస్ మండల కోశాధికారి బొంత దశరథ, ఆంజనేయులు,నాంపల్లి మండల ఉపాధ్యక్షుడు శివ మాదిగ మునుగోడు,పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య మాదిగ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ మాదిగ,చండూరు మండల ఉపాధ్యక్షులు గంట కంపు రమేష్ మాదిగ,విహెచ్పిఎస్ నాయకులు పరమేష్ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు

**మునుగోడు, సెప్టెంబర్, 1, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని పద్మశాలి కుటుంబానికి చెందిన రావిరాల శ్రీను అనారోగ్య కారణాలతో మరణించాడు మరణ వార్త తెలుసుకొని బాధిత కుటుంబానికి5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారుఅనంతరం మాట్లాడుతూ అకాల మరణం చెందినందుకు చాలా బాధాకరంగా ఉందని చెప్పుకొచ్చారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తరపు నుండి బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చూస్తానన్నారు ఈ సందర్భంగా రెడ్డి మల్ల యాదగిరి, మిర్యాల సత్తయ్య, రవిరాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు



# కోదాడలో పెన్షన్ విద్రోహ దినం

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**




సెప్టెంబర్ 1, పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎస్ సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు బడుగుల సైదులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.భద్రత, భరోసా లేని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ దశలవారీగా వివిధ రూపాలలో నిరసన ,ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే ఉద్యోగుల భవిష్యత్ సంక్షేమం కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు.పెన్షన్ ఉద్యోగుల హక్కు , అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యతనీ తెలిపినారు. న్యాయబద్ధమైన పాత పెన్షన్ విధానాన్ని అందరికీ అమలు చేయాలని కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఓ పి ఎస్ ఉపాధ్యాయ మిత్రులు మద్దతు తెలియజేసినారు. కా ర్యక్రమంలో కోదాడ డివిజన్ సిపిఎస్ ఉపాధ్యాయులు జానకిరామ్, వేణు కుమార్, రవి, శ్రీనివాసరావు, అశోక్ గౌడ్, ఇందిర, విజయ, సురేష్,జానీ, ధర్మ, ఆదిల్, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# నర్సింలగూడెం హెచ్.ఎం ను వెనక్కు పంపించాలని కలెక్టర్ కు వినతి




**నాంపల్లి, సెప్టెంబర్,01(ప్రజా జ్యోతి):**

మండలంలోని ప్రాథమిక పాఠశాల నర్సింహులగూడెంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును జీ.వో నెంబర్- 25 విరుద్ధంగా వేరే మండలానికి పంపించటం నాంపల్లి మండల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అని సోమవారం గ్రీవెన్స్ లో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలిసి నరసింహ విన్నవించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ నాంపల్లి మండలం నరసింహంగూడ పాఠశాలకు ప్రభుత్వం వారిని అపాయింట్మెంట్ చేస్తే, మునుగోడు మండలంలో విధులు నిర్వహిస్తే ఏ విధంగా వేతనం చేస్తారని గతంలో పలుమార్లు వినతిపత్రాలు కూడా ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, అందుకే వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీ.వో నెంబర్ 25 ను విడుదల చేసిందని, దాని ప్రకారం ఏ మండలంలో ఉన్న ఉపాధ్యాయులను ఆ మండలంలోని వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలని నిబంధనలు ఉన్నాయని, వాటిని తుంగలో తొక్కిన అధికారుల పైన చర్యలు తీసుకొని నరసింహుల గూడెం పాఠశాలలో 16 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారని ఇది ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధమని,11 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని నిబంధన ఉన్నదని, దాని అధికారులు పట్టించుకోవడం లేదని వారన్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జిల్లా విద్యాశాఖ అధికారికి వెంటనే నరసింహులగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును వెనక్కి పంపించాలని చెప్పడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి ఆమెను వెనక్కు పంపించాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు మరియు నర్సింహులగూడెం గ్రామస్తులు మరియు తల్లిదండ్రుల సహకారంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి పేద విద్యార్థులకు న్యాయం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు జింకల సత్యనారాయణ మరియు కాస్ఫరాజ్ వెంకన్న పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం పట్టుదల

## జీర్ణించుకోలేకపోతున్న విపక్షాలు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 01, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి పట్టుదలతో పని చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని నిబంధనను కేసీఆర్ ప్రభుత్వం రూపొందించిందని విమర్శించారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలంటే కెసిఆర్ పెట్టిన నిబంధనను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో 50 శాతం నిబంధనను తొలగించారని, 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి చట్ట సవరణ చేసి తీర్మానం చేశాడని కొనియాడారు. బీసీ బిల్లుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల ఆదరణ పెరుగుతుందనే అక్కస్తోనే బిజెపి రాష్ట్రపతి వద్ద ఇప్పటికే పెండింగ్ లో ఉన్న బిల్లును తొక్కి పట్టిందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించి తీరుతోందని ఐలయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కరెంటు శ్రీరామ్ నాయక్, లాలు, రవీందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం తప్పని తిప్పలు

## కొత్తపల్లి సహకార సంఘం వద్ద భారీ క్యూ లైన్



**హోలియా,సెప్టెంబర్1(ప్రజా జ్యోతి) :**

యూరియా కోసం రైతన్నలు అష్ట కష్టాలు పడుతున్నారు.పనులన్నీ వదులుకొని గంటల తరబడి క్యూలో నిల్చుంటున్నారు.గత వారం రోజులుగా యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం కొత్తపల్లి సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు తెల్లవారుజాము నుండే క్యూ లైన్ లో నిలుచున్నారు. కొత్తపల్లి సంఘానికి ఆదివారం 40 టన్నుల యూరియా వచ్చిందన్న విషయం తెలియడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు.స్టాక్ వచ్చిన ఒక్కో రైతుకు రెండు బస్తాలు చొప్పున ఇచ్చినట్లు సంఘం అధికారులు తెలిపారు. రైతులు మాట్లాడుతూ వరి నాట్లు వేసి రోజులు గడుస్తున్న యూరియా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పొలం పనులు వదులుకొని యూరియా కోసం సహకార సంఘాల వద్ద పడి కాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వచ్చే యూరియా రైతులకు సరిపోవడం లేదు,దీంతో యూరియా కోసం సహకార సంఘాల వైపు పరుగులు పెడుతున్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



**గుండాల సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :**

గుండాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద టెంపుల్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రుల్లో భాగంగా వినాయక మండపం వద్ద దేవనబోయిన ఐలయ్య భార్గవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయక మండపం వద్ద దేవన బోయిన ఐలయ్య భార్గవి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు ఆవుల శ్రీనివాస్ గిరికత్తుల శ్రీనివాస్ ఆవుల చంద్రయ్య శివ శ్రీనివాస్ అన్నదానం కార్యక్రమానికి సహకరించిన దేవన బోయిన ఐలయ్య భార్గవి దంపతులకు శాలువాగప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సూదగాని యాదగిరి బొల్లం శ్రీహరి ఎల్కేటి మల్లయ్య సుధగాని బాలకృష్ణ ఉమేష్ బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

గుండాల సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)

గుండాల మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీడీవో దేవేందర్ రావు తో పాటు మిగతా సిబ్బంది అందరూ కూడా నల్ల బ్యాడ్జీలతో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన చేశారు ఉద్యోగస్తులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగుల భద్రత ప్రభుత్వంపై ఉందని మాకు ఉండవలసిన పెన్షన్ రద్దు చేసిన దానిపై నిరసిస్తూ నిరసన తెలుపుతున్నామని అన్నారు ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ఉద్యోగస్తులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి అంటూ నినాదాలు చేశారు ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరు కలిసికట్టుగా ఉండి పెన్షన్ సాధించుకోవాలని ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి దేవేందర్ రావు సూపరింటెంట్ డి మల్లయ్య సీనియర్ దేవేందర్ సిబ్బంది పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం

**మునుగోడు, సెప్టెంబర్, 01,( ప్రజా జ్యోతి)**



మునుగోడు నియోజకవర్గం లోని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన కళ్యాణి లక్ష్మి చెక్కులని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులు కు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా బాధిత కుటుంబాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి చండూర్ మార్కెట్ చైర్మన్, దోటి నారాయణ,ఓ బి సి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య , మునుగోడు తాసిల్దార్ నేలపట్ల నరేష్, మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీఎంపీటీసీ కర్నాటి స్వామి, చెన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భాస్కర్, యాదయ్య, అన్వర్,చీమల రాజు ఆవుల శ్రీనివాస, హేమలత, అనూష, పాల్గొన్నారు. యూరియా కోసం రైతులు నిద్రాహారాలు మాని, సొసైటీ ముందు క్యూ...

## -యూరియా కోసం తప్పని తిప్పలు

నిడమనూరు ,సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి ): నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు,త్రిపురారం, పెద్దవూర, గుర్రంపోడు, అనుముల మండలాల్లో యూరియా కొరత తీవ్రంగా కనిపిస్తోంది.నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ముందు రైతులు పాడి కాపులు కాస్తూ, రాత్రిపూట అక్కడే నిద్రించే పరిస్థితి ఏర్పడింది.గత పది రోజులుగా యూరియా కోసం రైతులు నిద్రాహారాలు మాని, సొసైటీ ముందు క్యూల్లో నిలబడి ఎదురుచూస్తున్నారు. అయినప్పటికీ సరిపడా యూరియా అందక, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని సరిచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా గుర్రంపోడు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారు జాము నుంచే రైతులు బారులు తీరుతున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడ్డా ఒక్క బస్తా మాత్రమే ఇవ్వడంతో, అధికారులు పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు, రాజకీయ నాయకులు చొరవ తీసుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతులు వేడుకుంటున్నారు.నిడమనూరు మండలకేంద్రంలో ఉదయం 7 గంటల నుండి యూరియా కోసం పెద్ద ఎత్తున ధర్నా కు దిగిన రైతులు 3 కిలోమీటర్ల వరకు హైవే పై వాహనాలు నిలిచిపోయినాయి.గత 12 రోజులుగా యూరియా కోసం పడిగాపులు కాసిన రైతులు అయితే సోమవారము యూరియా ఇస్తానని అధికారులు చెప్పినారు.ఆదివారం 3 లారీల యూరియా రాత్రికి రాత్రే తెలియకుండా ఇవ్వడంతో ఆగ్రహించిన రైతులు అందించారు.గత నాలుగు రోజుల నుండి క్యూ లైన్ లో చెప్పులు,పాస్ పుస్తకాలు, టవల్స్,రాళ్లు క్యూలైన్లో పెట్టుకున్న రైతులు సొసైటీ అధికారులు, అగ్రికల్చర్ అధికారులు యూరియా ని బ్లాక్ అమ్ముకుంటున్నారని రైతుల ఆందోళన చేపట్టినారు.సోమవారం దేవరకొండ– మిర్యాలగూడ ప్రధాన రహదారిపై భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. యూరియా లేక పంట చేలుకు ఎదుగుదల లేదని రైతులు అవస్థలు పడుతున్నారు అని రైతుల ఆవేదన చెందుతున్నారు. సంబందించిన అధికారులు నచ్చచెప్పడంతో ధర్నా విరమించారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**:-డిప్యూటీ డిఎంహెచ్ఓ జయమనోహరి**



**మునగాల సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):-**

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి అన్నారు. మునగాల మండలం నారాయణ గూడెం గ్రామంలో విజృంభిస్తున్న విష జ్వరాల ప్రభావం వల్ల డెంగ్యూ బారిన పడిన వారి గృహాలను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. నారాయణ గూడెం గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసులు తగ్గేవరకు వారం రోజులపాటు క్యాంపు నిర్వహించాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీశైలం మరియు డాక్టర్ వినయ్ కుమార్ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి, సూపర్వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, ఏఎన్ఎం సుచరిత, పావని మరియు ఆశ లు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే

**మునగాల సెప్టెంబర్ 01 ( ప్రజా జ్యోతి):-**

మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో రహదారిలు అధ్వానంగా తయారయ్యాయి. ఏండ్లు గడుస్తున్న మరమ్మతులు చేపట్టకపోవడంతో రాకపోకలకు కష్టంగా మారింది. అసలే వర్షాకాలం చినుకు పడితే రోడ్లన్నీ సముద్రాన్ని తలపించేలా అధ్వానంగా తయారవుతున్నాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వాహనదారులతో రాద్దీగా ఉండే ప్రధాన ఆర్అండ్బీ రహదారి వర్షం నీటికి సముద్రం గా మారింది. రెండు అడుగుల లోతులో నీరు నడవడం తో ప్రజలు రాకపోగాలకు అవస్థ పడుతున్నారు. రోడ్డు దెబ్బతిని గోతులుగా మారిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీనికి తోడు ఎత్తు ఫలాలుగా మారినా రోడ్లలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయి.ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిల్వ ఉన్న నీటిని తొలగిస్తే ప్రజల ప్రయాణం సజావుగా సాగు తుంది. రోడ్డు ప్రక్కన డ్రైనేజీ లేక వర్షపు నీరు నిల్వ ఉంటుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటితో దోమలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మండల స్థాయి అధికారులకు,గ్రామపంచాయతీ కార్యదర్శి కి తెలియపరిచిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు, ప్రయాణికులు తెలియపరిచారు.





# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి ):**



నార్కట్ పల్లి మండల కేంద్రంలో కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగటి మల్లికార్జున్రెడ్డి, మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బి. ఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రాష్ట్ర రోకోచేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదానాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సుమారుగా గంటపాటు సాగిన ఆందోళనలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రేవంత్ రెడ్డి కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రేగట్టే మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి కాలేశ్వరం ప్రాజెక్టుపై నిరాధార ఆరోపణలు చేయడం కాంగ్రెస్ అసలైన దురుదేశాన్ని బయటపెడుతుందని విమర్శించారు. ప్రాజెక్టు ద్వారా కోట్ల మంది రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని చూడలేకనే కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి ప్రజాహిత నేతలపై తప్పుడు ఆరోపణ చేయడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజలతో, రైతులతో మరియు కార్మికులతో కలిసి బృహత్తర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి జరగడం లేదని ఆగిపోతున్న అభివృద్ధిని మళ్లీ దూసుకుపోవడానికి బిఆర్ఎస్ కదలికలు విప్లవంలా మారుతాయని వ్యాఖ్యానించారు. ప్రజల కష్టాలు రైతుల కన్నీళ్లు, విద్యార్థుల కలలు ఇవన్నీ కాంగ్రెస్కు కుతంత్రాలకు బలికాకుండా రక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో చెరువుగట్టు రాజా మాజీ సర్పంచ్ బాలకృష్ణ, పుల్లంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, కొత్త నరసింహ, మేక వెంకట్ రెడ్డి, మహేశ్వరం సతీష్, సత్తిరెడ్డి, ప్రజ్ఞాపురం రామకృష్ణ, చిట్యాల రవిచంద్ర, నాగరాజు, జానీ, పరమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఆర్ రోడ్డు ను మార్చండి

## తాసిల్దార్ కు లింగంవారి గూడెం రైతుల వినతి



**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 01, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ నూతనంగా నిర్మించ తలపెట్టిన ట్రిబుల్ ఆర్ రోడ్డును తమ రెవెన్యూ భూముల నుంచి తప్పించాలని సంస్థాన్ నారాయణపురం మండలం లింగం వారి గూడెం గ్రామ రైతులు తహసిల్దార్ శ్రీనివాసరెడ్డిని కోరారు. సోమవారం రైతులు తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం అందజేశారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు ను ఓ ఆర్ ఆర్ నుంచి 40 కిలోమీటర్ల పరిధికి తగ్గించాలని కోరారు. హెచ్ఎండిఏ ప్రకటించిన సర్వే నెంబర్ల ప్రకారం తమ భూములు రోడ్డు పరిధిలోకి వెళ్తున్నాయని తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ రోడ్డును మా భూముల నుంచి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పల్లె పుష్ప రెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, పుల్లారెడ్డి, నాగార్జున రెడ్డి, శంకర్, లక్ష్మయ్య, గాలయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభూమిలోకి వచ్చి అలజడి.. అడిగితే షెటిల్ చేసుకోవాలంటూ బెదిరింపులు

## న్యాయం చేయాలంటూ బాధితుల ఆక్రందన

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,( ప్రజాజ్యోతి ):**

డబ్బులు పెట్టి కొనుగోలు చేసిన తమ పట్టా భూమిలో హద్దులు ఏర్పాటు చేసుకుంటుండగా, కొందరు భూ కబ్జాదారులు అడ్డుపడుతూ అడిగితే ఎంతో కొంత ఇచ్చుకొని షటిల్ చేసుకోవాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ పట్టణానికి చెందిన రిజ్వాన్,రహీంలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారి గోడు వెళ్ళబుచ్చుకున్నారు. 2024లో పాలేటీ కృష్ణ మోహన్ రావు అనే వ్యక్తి వద్ద సర్వే నంబర్ 741లో భూమిని కొనుగోలు చేశామన్నారు.



అనంతరం తమ భూమిలో చదును చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తుండగా పట్టణానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి అండతో కొందరు వ్యక్తులు తమను ఆటంక పరుస్తూ ఎలాంటి ఆధారాలు లేకుండానే ఈ భూమి తమ దంటూ అలజడి సృష్టిస్తున్నా రన్నారు. కొద్దికాలం తర్వాత మధ్యవర్తుల ద్వారా అడిగినంత డబ్బులిచ్చి సెటిల్ చేసుకోవాలని రాయబారాలు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తాము పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సదరు వ్యక్తులపై కేసు కూడా నమోదు అయిందని తెలిపారు. అయినా తమను ఇబ్బంది పెట్టడంతో కోర్టు నుండి అన్ని ఉత్తర్వులు తీసుకుని వచ్చామని, రెండు రోజుల క్రితం ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తుండగా మరలా సదరు వ్యక్తులు అడ్డుతలిగేందుకు ప్రయత్నించడంతోపాటు, తమపైనే తప్పుడు ప్రచారాలు చేస్తూ హంగామా చేస్తున్నారని అన్నారు. అలాంటి వారి నుండి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జానీ,షకీల్ తదితరులు ఉన్నారు.

# వన్ టౌన్ సి ఐ గా ఎం నాగభూషణ్ రావు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,( ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ వన్ టౌన్ నూతన సిఐ గా మరదనా నాగభూషణరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన మోతీ రామ్ బదిలీపై హైదరా బా ద్ వెళ్ళగా ఆయన స్థానం లో నల్లగొండలో పనిచేస్తున్న నాగభూషణ్ రావు బదిలీపై వచ్చి బాధ్యతల స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐకు సిబ్బంది సాదరంగా ఆహ్వానం పలికారు. అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని సిఐ అన్నారు. అనంతరం మిర్యాలగూడ డి.ఎస్.పి .కె రాజశేఖర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్

నాంపల్లి, సెప్టెంబర్,01(ప్రజా జ్యోతి):రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పెద్దాపురం మోడల్ స్కూల్లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక సమస్యలతో సతమతమవుతున్నాయని అన్నారు. పాఠశాల భవనాలు శిథిలవస్థలో ఉండి వర్షానికి కూలిపోతున్నాయని వాపోయారు. వెంటనే సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మధ్యాహ్నం భోజనం సంబంధించి మెస్ చార్జీలను 30 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేక విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని వెంటనే విద్యాశాఖ మంత్రి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారు ప్రవీణ్, సాయి, మహేష్ తరుణ్,శరత్ ఉన్నారు.



# అన్నదానం మహాదానం..

**హాలియా,సెప్టెంబర్1(ప్రజా జ్యోతి) :**

అన్ని దానాలలోకెళ్ల అన్నదానం మహాదానమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు.సోమవారంహాలియా పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని అన్నారు. స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో చీరళ్ళ లింగయ్య, చిట్టిప్రోలు శ్రీను,వెంపటి శ్రీను, శ్రీకాంత్,సురేందర్,కృష్ణయ్య, పాంపాటి శ్రీను, వీరమల్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పదవ సారి అన్నదానం, “మనం స్వచ్ఛంద సేవ సంస్థ”

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని దాసరి గూడెం పోలగోని బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా కుమారుడు నాగరాజు తన తల్లి మీద ఉన్న ప్రేమతో ప్రతి నెల బిక్షాటన చేసే వారికి, నిరుపేదలకు, నిస్సహాయులకు, వందమందికి నిత్యం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని ఇంత పెద్ద చేసిందని, మా మధ్య నుండి దూరమైన మా మదిలో ఎల్లకాలం తోడుగా ఉంటుందని, నా చేతనైన మేర ప్రతి నెల నిరుపేదలకు అన్నదానం చేస్తామని తెలిపారు. మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో పోల గాని ప్రవీణ్, చందు పాల్గొన్నారు.



# నవయువ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

## హాజరైన తెలంగాణ ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు

**చిట్యాల సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):**



పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు కూతురు క్రీ%శీ%కార తో కలిసి నల్లగొండ జిల్లా ఖూదబక్షపల్లి గ్రామంలో నవయుగ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గత మూడు సంవత్సరాలు గణేష్ విగ్రహాన్ని యూత్ సభ్యులకు అందజేస్తున్న ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పందుల పండు గౌడ్,పాలకూర యాదయ, పల్లె మహేందర్, అయితగోని జంగయ్య, పాలకూర వెంకటేష్, మాధగోని స్వామి, సిరాగోని వెంకటేష్, బుర్రకళ లింగం,పాలకూర నవీన్, ఎరజాల జాగనాధ్, బోయపల్లి మహేష్, గోల్కొండ శివ, కారింగు రమేష్, ఎరజాల గోపాలకృష్ణ, బుచ్చల మహేందర్, పందుల నవీన్, గోల్కొండ సాయి, పందుల ప్రవీణ్, గోల్కొండ ప్రవీణ్, పందుల బన్నీ,కారింగు మహేష్తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పహాడ్ కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**తుర్కపల్లిమండలం, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామ కుమ్మర సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జాగిల్లపురం రాజయ్య, యూత్ అధ్యక్షునిగా జాగిళ్ళపురం బాల కృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య ,ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, ఆలేరు కన్వీనర్లు జివిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, ప్రచార కార్యదర్శి కొండల్, గ్రామస్తులు ఇంద్రపాలకృష్ణ, జాగిలాపురం సత్తయ్య ,శ్రీనివాస్, రాములు ,మహేష్ ,భాస్క పాల్గొన్నారు.

# తక్షణమే రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్షణమే యూరియా సరఫరా చేసి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డిఓ సూర్యనారాయణకు అందించారు. రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్న యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణ పట్ల పక్షపాత ధోరణి వీడి యూరియాను సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20000, వేసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నారకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించడంతోపాటు రెండు లక్షల రూపాయల పైన ఉన్న వ్యవసాయ రుణాలను తక్షితమైన రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జాతీయ నాయకులు దొడ్డ వెంకటయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, మాతంగి ప్రసాద్, గెల్లి పుల్లయ్య, రాజు, భూక్య గోపాల్, నాగేశ్వరరావు, నరసింహారావు, కొండయ్య పాల్గొన్నారు.



# నిరుపేదలకు పెద్ద కొడుకు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చందూరు సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)**



చందూరు మండలంలో రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 21 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చందూరు తాసిల్దారు కె. చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలని ఒక స్పష్టతతో 30 మంది సరియైన పేదలను ఎంపిక చేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక, పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవం

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

భారత దేశ ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసి అగ్రస్థానంలో నిలుస్తున్నదని కోదాడ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ భాను కుమార్, లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఎల్ఐసి 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ బ్రాంచ్ కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా జరుపుకున్నారు.పాలసీదారులకు గత 69 సంవత్సరాలుగా నమ్మకమైన సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందిందని గ్రామీణ,పట్టణ ప్రాంతల ప్రజలకు ఇన్సూరెన్స్, పొదుపు ప్రాముఖ్యతను పెంచి దేశ ఆర్థిక వ్యవస్థకు చేయూతనిస్తుందని తెలిపారు.ఎల్ఐసిపై ప్రజల్లో పూర్తి నమ్మకం, విశ్వాసం ఉందన్నారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లియోపీ సంఘం అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్,విజయ శంకర్,సువర్ణ రాణి, కన్నయ్య, కాటేపల్లి సూర్యనారాయణ, వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మదన్ మోహన్ రావు, సత్యనారాయణ, వందనపు దయాకర్,డెవలప్మెంట్ ఆఫీసర్లు, సంస్థ ఉద్యోగులు, పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...!

## వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు విజయకుమార్ కి వినతిపత్రం అందించిన బీసీ నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 01,( ప్రజాజ్యోతి ):**

వారం రోజుల క్రితం అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారనీ నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు విజయకుమార్ ని కలిసి వినతిపత్రంసమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని లక్షలాది రూపాయలు సాగు కోసం అప్పుచేసి పెట్టుబడి పెట్టిన రైతులకు ఏలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. వ్యవసాయ శాఖ అధికా రులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎకరాకు ముప్పై వేల చొప్పున అందించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రవి కిరణ్ ఉన్నారు.



# వినాయకుడి మండపాలను సందర్శించిన సీఐ

**గుండాల సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**



గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను రూరల్ సీఐ శంకర్ గౌడ్ ఎస్సై ఎం తేజం రెడ్డి సందర్శించి పలు సూచనలు చేశారు ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించుకొని ప్రశాంతంగా శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని అన్నారు ముఖ్యంగా కమిటీ సభ్యులు మీరు ఏర్పాటు చేసుకున్న మండపం వద్ద 24 గంటలు అందుబాటులో ఉండాలని వర్షాలు పడుతున్నందున విద్యుత్ శాఖ అధికారులు కూడా అందుబాటులో ఉండి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై నిర్వాహకులపై ఉన్నదని అన్నారు నిర్వాహకులు ప్రశాంతంగా కార్యక్రమం నిర్వహించుకొని మా సేవలను వినియోగించుకోవాలని అన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఎన్నిక



తుర్కపల్లి మండలం, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)

తుర్కపల్లి మండల పంచాయతీ కార్యదర్శిల యూనియన్ ఎన్నికను సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యదర్శుల మండల అధ్యక్షునిగా మారగోని సాయి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అల్తాఫ్, ఉపాధ్యక్షురాలు పరిష శైలజ, కిష్టపాటి సందీప్ రెడ్డి, కోశాధికారిగా దన్సీరామ్ కొండయ్య ,గౌరవ అధ్యక్షులుగా బొల్లారం నరసింహ, సంయుక్త కార్యదర్శి ముకర్ల వెంకటేష్ ,అజ్మీర సురేష్, సలహాదారులుగా కొమ్మిరి శెట్టి బాలరాజు, కూరెల్ల నాగరాజు లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన యూనియన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ దంతూరి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సాగర్ లో కన్నుల పండువగా గణేష్ శోభాయాత్ర

## గంగమ్మ ఒడిలో గణనాథులు నిమజ్జనాలు





**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పంచరాత్రులు పూజల అందుకొని ఊరేగింపుగా సాగర్ లో సోమవారం గణేశుని శోభ యాత్ర నెలకొంది ఇప్పటికే సమ్మక్క సారక్క పుష్కర ఘాట్ వద్ద అధికారులు నిమర్జనాలకు భారీ ఏర్పాట్లు చేశారు,ఐదు రోజులు ఘనమైన పూజలందుకున్న గణప య్యకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.రంగు రంగుల కాగి తాలు,పూలు,విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహా లను ఉంచి కన్నుల పండువగా శోభయాత్ర నిర్వహించారు,నాగార్జునసాగర్ కృష్ణానది తీరంలో గంగమ్మ ఒడిలోకి గణేశుని చేర్చారు,నిమర్జనాల ఏర్పాట్లను పెద్దవూర,మండల రెవెన్యూ అధికారులు, నందికొండ మున్సిపల్ అధికారులు, మరియు నాగార్జునసాగర్ పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు, ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ లో గణేశుని శోభయాత్ర కన్నుల పండుగ జరుగుతుంది

# గోలి రాంరెడ్డికి ఎంపీ రఘువీర్ నివాళి



**హాలియా,సెప్టెంబర్1(ప్రజా జ్యోతి)**

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమీప బంధువు హాలియా అనుముల కు చెందిన గోలి రాం రెడ్డి దశదినకర్మ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి లు సోమవారం హాజరై రామ్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.రామ్ రెడ్డి కుందూరు జానారెడ్డికి అత్యంత దగ్గరి బంధువు కావడంతో కుందూరు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.వారితో పాటు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మేరెడ్డి వెంకట్ రాహుల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కాకునూరి నారాయణ,చింతల చంద్రారెడ్డి,గౌని రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

# గుండు లింగరాజు మృతి పార్టీకి తీరని లోటు.



**నడిగూడెం, సెప్టెంబర్ 1,ప్రజా జ్యోతి :**

నడిగూడెం గ్రామానికి చెందిన గుండు పెద్ద లింగరాజ్ మృతి అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మృతుడు లింగరాజు నివాసం వద్ద ఆయన పార్థిహదేహం పై పార్టీ జెండా కప్పి పూలమాలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సీనియర్ పార్టీ నాయకుడుగా ఉంటూ పార్టీ పటిష్టతకు ఎంతో పని చేశారని, గ్రామాభివృద్ధికి ఎంతో సహకరించారని తెలిపారు.వారి మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. అందరితో కలివిడిగా ఉండే లింగరాజు అకస్మాత్తుగా మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లింగరాజు అంతిమయాత్రలో పాల్గొని పాడేను మోశారు. నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు నళిని వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్,గుర్రం నీలిమగాంధీ,పాతకోట్ల నాగేశ్వరరావు, అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పల్లపు సందీప్, శ్రీకాంత్,నాగరాజు ఉన్నారు.

# మూగజీవలని కాపాడాల్సిన గోపాలమిత్ర మూగబోయింది..

నడిగూడెం , సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి:

నడిగూడెం మండలం కరివిరాల గ్రామములో సిపిఎం ప్రజా పోరుబాట సర్వే వర్షంలోనే ప్రారంభించిన సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ గోపాలమిత్ర బిల్డింగును సందర్శించి మాట్లాడుతూ మూగజీవాల్ని రక్షించవలసిన గోపాలమిత్ర మూగబోయిందన్నారు. గ్రామంలో గోపాలమిత్రాన్ని గత 11 సంవత్సరాలు క్రితం ప్రారంభించారు నేడు నిర్వహణ లేక కంప చెట్లతో అధ్వాన స్థితిలో ఉందని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కంప చెట్టుతో నిండి ఉన్న గోపాలమిత్రని శుభ్రం చేసి మూగజీవాలన్ని కాపాడాలని అన్నారు. చాలా ఖర్చు చేసి ప్రైవేట్ వ్యక్తులతో మూగజీవాలకు వైద్యం చేపించుకుంటున్నమని అధికారులు స్పందించి గోపాలమిత్రని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీని సందర్శించిన సర్వే బృందం ఎదుట అర్హత కలిగిన కలిగిన తమకి డబల్ బెడ్రూమ్ ఇల్లు రాలేదని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి న్యాయం చేయాలని తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు %షాఖ%మస్తాన్, శాఖా కార్యదర్శి కేశగాని భద్రయ్య, పుచ్చ అంజయ్య, సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మొగిలి భద్రమ్మ, భద్రయ్య,చింతలపాటి శ్రీను, వెంకన్న, గురవయ్య, భాష, మండవ శ్రీను,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# రవీంద్ర భారతి యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

భువనగిరి,సెప్టెంబర్ 1

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని స్థానిక ఆర్బీ నగర్ ఉప్పలమ్మ గుడి రవీంద్ర,భారతి యూత్ ఆధ్వర్యంలో గణనాధుడు కి ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగ,రియల్ విసన్ రియల్ ఎస్టేట్ ఎండి, జక్క బాలాజీ పాల్గొన్నారు.ఈ సందర్బంగా,వారు పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు,ముచ్చల మనోజ్ కుమార్ యాదవ్,ఆర్జున్,కిట్టు సాయి చరణ్,విశాల్,గౌరీ మనోహర్ అను,మణి పాల్గొన్నారు.



## కాళేశ్వరం కుట్రను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ధర్నా



**హాలియా,సెప్టెంబర్1(ప్రజా జ్యోతి) ,:**

కాళేశ్వరం విచారణను సిబిఐ కి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో సోమవారం హాలియా ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి డైవర్షన్ రాజకీయాలు నడిపిస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో రైతులు యూరియా దొరకక రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతుంటే మరోపక్క కాళేశ్వరం కమిషన్ పేరుతో కెసిఆర్ ను ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశం సిబిఐ కి అప్పజెప్పడం దుర్మార్గమన్నారు.తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను సహనం చేశారు.కార్యక్రమంలో పెద్దవూర మాజీ ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, రవి నాయక్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, నల్లగొండ సుధాకర్,కేతావత్ బిక్ష నాయక్,పోదిల శ్రీనివాస్,సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**గ్రీవెన్స్ డే లో దాదాపు 54 మంది అర్జీదారులతో నేరుగా**

**ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి జిల్లా ఎస్పీ**

**నల్గొండ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 54 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.



## ప్రతి విద్యార్థి యొక్క శాశ్వత అకాడమిక్ ఖాతా నెంబర్ రిజిస్ట్రేషన్ చేయాలి...!

### ప్రైవేట్ విద్యాసంస్థల సదస్సులో ఎంఈఓ బాలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,( ప్రజాజ్యోతి ):**



ప్రైవేట్ పాఠశాలల్లో చదివె ప్రతి విద్యార్థికి ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్( అపార్ ) ను యు డైస్ ప్లేస్ లో నమోదు చేయాలని మండల విద్యాశాఖ అధికారి లా వూరి బాలు నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని మండల వనరుల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు గల విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ పాఠశాలకు వచ్చి ఉచితంగా చేయించుకోవాలన్నారు. ప్రతి పాఠశాల ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండవలెనన్నారు. పాఠశాల గుర్తింపు ఏ పేరుతో ఉన్నదో అదేవిధంగా పాఠశాలల బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. మూసివేసిన పాఠశాలల రికార్డులు ఎమ్మార్సీ కేంద్రానికి అప్పగించాలని, లేనిపక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. అడ్మిన్ చర్ రిజిస్టర్లను అప్డేట్ చేసుకోవాలని, ఇలాంటి ఆధారాలు లేకుండా పుట్టిన తేదీ మార్పు చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**



ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి. బ్రహ్మం పోసన బోయిన. హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే చేసి అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి వట్టికూటి శ్రీకాంత్ వినతి పత్రం అందచేసి మాట్లాడారు పేదలకు ఎన్నికల హామీలను వర్తింపజేసి అమలు చేయకపోతే ఉధృతమైన ప్రజా పోరాటం తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన నేటికీ ఏ ఒక్క పేదవాడికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రచార ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వం అసలైన పేదవారికి మంజూరి ఇవ్వటం లేదన్నారు. తక్షణమే పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు, రోడ్లు, డ్రైనేజీ, కరెంటు ఇంటి నెంబర్లు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మాదూరి నరసింహ చారి మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకట చంద్ర నూకల లక్ష్మీనరసింహ తంగేళ్ల గోపరాజు జింకల గోపి సైదమ్మ నూకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలో పాల్గొనడం అభినందనీయం

**హాలియా,సెప్టెంబర్1(ప్రజా జ్యోతి) :**

యువకులు స్వచ్ఛందంగా రక్తదానశిబిరంలో పాల్గొనడం అభినందనీయమని నల్గొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు.సోమవారం వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి తనయుడు చిట్టిప్రోలు యశ్వంత్ పెళ్లిరోజు సందర్భంగా నల్లగొండ లివర్ బ్యాంక్ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి ఏడాదిలో మూడుసార్లు రక్తదానం చేయవచ్చని అన్నారు.యువకులు చైతన్యవంతులై విరివిగా రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్న వారికి ప్రాణం పోస్తున్నారని ప్రశంసించారు. శిబిరంలో స్థానిక యువకులు రైస్ మిల్లర్స్ సిబ్బంది పాల్గొని పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ తాలూకా కార్యదర్శి పేలపూడి బాలకృష్ణ,మిల్లర్స్ కుక్కడపు రమేష్,చిట్టిప్రోలు హేమంత్,రామంజి రెడ్డి, చిట్టిప్రోలు కరుణాసాగర్,వెంకట్ రెడ్డి,ఖలీల్ కొత్త మాసు ప్రసాద్,ప్రశాంత్ మహేష్,కొండల్,రాజేష్,రవితేజ పాల్గొన్నారు.



## అస్వస్థతకు గురై యువకుని మృతి

**వలిగొండ సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

చేపల చెరువు కాపాలకు వెళ్లిన యువకుడు అస్వస్థతకు గురై చెరువు వద్ద మృతి చెందిన ఘటన మండలంలోని గోకారంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెరక శ్రీను(35) అనే యువకుడు చేపలు పట్టుకొని జీవించే యువకుడు ఆదివారం గోకారం గ్రామంలోని చెరువు వద్ద కాపలగా చెరక విక్రం, చెరక యాదగిరి అనే వ్యక్తులతో కలిసి కాపలకు వెళ్లి అక్కడే అస్వస్థకు గురై రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ సోమవారం తెలిపారు.

# వెండి బంగారు నగలు చోరీ



హుజూర్ నగర్ సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)

వెండి బంగారు నగలు చోరీ అయిన ఘటన మండల పరిధిలోని గోపాలపురం లో చోటు చేసుకుంది. ఎస్ఐ మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 28 వ తారకున పేరూరి భాగ్యరాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్రగుంట గ్రామం కు వెళ్లి అక్కడ రెండు రోజులు ఉండి సోమవారం ఉదయం 8 గంటలకు వచ్చి చూడగా ఇంటి దాచి పెట్టినటువంటి అతని భార్య బంగారు వెండి నగలు కొంత డబ్బు గుర్తుతెలియని దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి దొంగిలించుకుపోయారని ఫిర్యాదు ఇవ్వడంతో హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు నేర స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

వలిగొండ సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి)

విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని స్థానిక ఎంపీపీఓ జలంధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 69 వ మండల స్థాయి ముగింపు క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం విద్యతోపాటు క్రీడలు అలవర్చుకోవాలని, క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెంపొందుతుందని, మానసిక ఉల్లాసం క్షలుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్, ఉపాధ్యాయులు స్వామిరాజు, చండీ ప్రసాద్, మల్లేశం, మహేష్, సంధ్యారాణి, జయరాని, రాం ప్రసాద్, ఐలయ్య, పాల్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతి యుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

## నకిరేకల్ పట్టణ కేంద్రంలో గణపతి మండపాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

## మండప నిర్వాహకులు పోలీస్ వారి సూచనలు,సలహాలు పాటిస్తూ సహకరించాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్





నల్గొండ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)

జిల్లాలో వినాయక నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాల బాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను పరిశీలించి మాట్లాడుతూ.. జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణం ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనం వరకు పోలీస్ యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. జిల్లాలో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ,పెట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, 24ి7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు విద్యుదీకరణ జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు.ప్రతి మండపాల వద్ద నిర్వాహకులు అందుబాటులో ఉండాలని అన్నారు.సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.నిమజ్జనం వరకు పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, యస్బి సిఐ రాము,నల్లగొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

# ఆలేరు మున్సిపాలిటీలో కుమ్మరివాడ, రంగనాయక వీధి ప్రాంతాన్ని వరద ముంపు నుండి కాపాడే వరద కాలువ నిర్మాణం చేపట్టాలి

## ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

సోమవారం రోజున ఆలేరు పట్టణంలోని కుమ్మరి వాడ రంగనాయక వీధి లో వరద ముంపు నుండి కాపాడే పెద్దమ్మ గుడినుండి ఈదమ్మ గుడివరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇగ్బాల్ మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీలోని రంగనాయక వీధి కుమ్మరివాడ కు సంబంధించిన అనేక కాలనీలు ప్రతి సంవత్సరం ఇండ్ల లోకి వరద వచ్చి మోకాలిలోతు నీరు నిలుస్తుందని దీనికి శాశ్వత పరిష్కారంగా గతంలో పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడి వరకు రెండు కోట్లతో రూపాయల అంచనాలతోవరద కాలువ నిర్మిస్తామని శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని ఈ ప్రాంతంలోని ప్రజలు వర్షాకాలంలో అనేక బాధలు పడుతున్నప్పటికీ పాలకులు నిర్లక్ష్యం వీడడం లేదని వరద కాలువ నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు నూతన ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రజా సమస్యలను పరిష్కరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని అన్నారు ఆలేరు మున్సిపాలిటీ నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ ఈ మున్సిపాలిటీలో అనేక సమస్యలు తీష్ట తిష్ట వేశాయని ఆలేరు పాత పట్టణముగా పేరుగాంచిన కుమ్మరివాడ రంగనాయక వీధి పెద్దమ్మ గుడి ప్రాంతం లో అనేక సమస్యలు ఉన్నాయని వీటిని పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు, పాత గ్రామపంచాయతీ స్థానంలో మున్సిపల్



కి కొత్త భవనం నిర్మిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు నూతన భవనం ఊసే లేదని వెంటనే ఆలేరు మున్సిపాలిటీకి నూతన మున్సిపల్ భవనం పాత గ్రామపంచాయతీ భవనం ప్రాంతంలోనే నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్ వడ్డేమాన్ బాలరాజు ఘనగాని మల్లేష్ మోరీగాడి అశోక్ ఎండి ఖలీల్ మోరీగాడి అంజయ్య బర్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

## విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత


## మరో 1500 మంది వరకు క్షతగాత్రులు

**కాబూల్,**

అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు- ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్ఘానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు- అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు- సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్పారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్ఘానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు-ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు- ఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.



# ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలి.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి




## భారీ వర్షాలు వల్ల దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్

**నల్గొండ ఆగస్టు 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి రహదారులు మాత్రం దెబ్బతినడం జరిగిందని, అందువల్ల నష్టం అంచనా వివరాలను వెంటనే తయారుచేసి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ %డ% బి, పంచాయతీ రాజ్ శాఖ ల కి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్ వే లు, కల్వర్ట్ ల డ్యామేజ్,

ఇరిగేషన్ కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజేక్ట్ లకి, చెరువు కట్టలకి చేయాల్సిన మరమ్మత్తులు సంబందించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ %డ% బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సి ఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారులు, ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు. జిల్లా నుండి ఎస్ పి శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,



దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక, ఆర్డీవోలు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

